RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 180 పేజీలు: 08 సోమవారం15డిసెంబర్2025



## బీజేపీ ఓటమి తప్పదు..

### ఓట్ చోరీ ర్యాలీలో రాహుల్ గాంధీ


ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి “ఓట్ చోరీ”కి పాల్పడిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఈ రోజు(ఆదివారం) ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్‌లో భారీ ర్యాలీ నిర్వహించింది.రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. సత్యమేవ జయతే అనే నినాదాన్ని మనం అందరి విన్నామని, కానీ సత్యం అనేది లేకుండా అధికారమే ముఖ్యమని మోహన్ భగవత్ అంటున్నారని విమర్శించారు. సత్యం, అసత్యం మధ్య యుద్ధం జరుగుతోందని ఆయన అన్నారు.బీజేపీ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పనిచేస్తోందని, సత్యం కోసమే కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని, హర్యానా ప్రజల ఓటు హక్కును హరించారని ఆరోపించారు. బ్రెజిల్ మహిళ హర్యాన ఓటటర్ లిస్ట్‌లో నమోదయ్యారని, యూపీకి చెందిన బీజేపీ నేత హర్యానాలో ఎలా ఓటు వేస్తారని ప్రశ్నించారు. సత్యం కోసం దేశం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతోందని అన్నారు. “ఓట్ చోర్, గద్దె ఛోడ్” అని దేశ ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు.

## గీత దాటితే కొరడా

ప్రజా గొంతుక డెస్క్ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో భద్రతకు సంబంధించి నగర పోలీసులు కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. డిసెంబర్ 31 రాత్రి నుండి జనవరి 1 తెల్లవారుజామున జరుపుకునే వేడుకల కోసం త్రీ స్టార్, అంతకంటే ఎక్కువ స్థాయి ఉన్న హెూటళ్లు, క్లబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు/పబ్‌ల నిర్వాహకులకు ఈ ఆదేశాలు వర్తిస్తాయి







## త్వరలోనే ఏఐ చాట్‌బాట్ సేవలు

ప్రజా గొంతుక డెస్క్ తిరుమల భక్తులకు శుభవార్త. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది.భక్తులు ఎక్కువసేపు వేచి చూడాల్సి వస్తోంది. భాషా సమస్యలు కూడా ఇబ్బందిగా మారుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ఆధారిత చాట్‌బాట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మరో 15 రోజుల్లో ఈ సేవలు ప్రారంభం కానున్నాయి.

## ఉప్పుడు బియ్యం అదనపు కోటా ఇవ్వండి



ప్రజా గొంతుక డెస్క్ రబీ సీజన్ 2024-25కు సంబంధించి ఉప్పుడు బియ్యం అదనపు కోటా మంజూరు చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.కేంద్రాన్ని కోరారు. సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) కింద ఎఫ్‌సీఐ ఇప్పటి వరకు 17.83లక్షల టన్నుల ఉప్పుడు బియ్యాన్ని సేకరించిందని.. మరో 10లక్షల టన్నులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు కేంద్రం 36 లక్షల టన్నుల బియ్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించిందని, ఈ మొత్తాన్ని 54 లక్షల టన్నులకు పెంచాలని కోరారు.సీఎంఆర్ గడువును జనవరి 31 వరకు పెంచాలని కోరారు

## ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ఫుట్‌బాల్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న రాజకీయ ఫుట్‌బాల్..పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కనిపించడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఇబ్బందుల కంటే మెస్సీయే రాహుల్‌కు ప్రాధాన్యమయ్యారని విమర్శించారు. హైదరాబాద్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు రాహుల్ హాజరుకావడంపై ‘ఎక్స్’ వేదికగా సంజయ్ స్పందించారు



## క్షమాభిక్ష తిరస్కరించిన రాష్ట్రపతి



ప్రజా గొంతుక డెస్క్ 2012లో మహారాష్ట్రలో రెండేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసి, హత్య చేశాడు ఓ దుర్మార్గుడు. ఈ కేసులో దోషిగా తేలిన వ్యక్తి క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు.

## తొలి మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా

ప్రజా గొంతుక డెస్క్ న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా (పీసీఐ) చరిత్రలో కీలక ఘట్టం నమోదైంది. దేశంలో జర్నలిస్టుల ప్రతిష్ఠాత్మక వేదికగా పేరొందిన పీసీఐకి తొలిసారిగా ఒక మహిళ అధ్యక్షురాలు ఎన్నిక కావడం విశేషంగా నిలిచింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం15
డిసెంబర్2025

# చెన్నారావుపేట మండలంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం దొంతి విస్తృత ప్రచారం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్).తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆదివారం 14 , డిసెంబర్ 2025 రోజున , నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలు, నిరుపేదల గృహ సమస్యను పూర్తిగా విస్మరించారని , అర్హత ఉన్నప్పటికీ లక్షలాది కుటుంబాలకు ఇళ్లు మంజూరు కాకుండా నిరీక్షణలోనే మిగిలిపోయారని , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా నిజమైన లబ్దిదారులను గుర్తించి, పారదర్శక విధానంలో పక్కా ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుంబాలకు భద్రమైన నివాసం కల్పించడం, మహిళలకు గృహ హక్కు కల్పించడం ఈ పథక ప్రధాన లక్ష్యమని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు పేదల జీవితాల్లో స్థిరత్వం, భరోసా తీసుకొస్తున్నాయని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువత సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం ఉపాధికి ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. గ్రామీణ యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును బలపర్చే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతో పాటు రైతులు, మహిళలు, కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థులకు మేలు చేసే పథకాలను దశలవారీగా అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. సర్పంచ్ ఎన్నికలు గ్రామాల భవిష్యత్తును నిర్ణయించే కీలక ఎన్నికలని, పేదలు, యువత, మహిళల సంక్షేమాన్ని ముందుంచే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తోగరు చెన్నారెడ్డి, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్ మరియు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో పేదల గృహ సమస్యకు శాశ్వత పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేయాలని నాయకులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





## గోపరాజుపల్లి మూడవ వార్డు అభ్యర్థి పాలకూర్ల బాలమ్మ విజయం

వలిగొండ డిసెంబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలో భాగంగా మూడోవ వార్డు అభ్యర్థిగా పాలకూర్ల బాలమ్మ 63 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు

## ప్రభుత్వం లేదా అన్నదాతలు ఆదుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధిగుగులోతు రమేష్ నాయక్ జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలోని ఎర్రకుంట తండాలో నివాసముంటున్నా గుగులోతు రాజు % దేవుల గత 5 సంవత్సరాలనుండి కంటి చూపు కనిపించక పోవడం నరాలు ప్రాబ్లమని వైద్యులు ఆపరేషన్ చెయ్యాలని సూచించారు మరియుదాదాపు ఖర్చు రెండు లక్షల వరకు అవుతుందని తెలిపారు తన దగ్గర డబ్బులు లేకపోవడంతో ప్రభుత్వ హాస్పిటల్ స్ అన్ని తిరిగిన ప్రయోజనం లేకపోవడంతో అధికారులు లేదా అన్నదాతలు ఆదుకోవాలని వేడుకుంటున్నారాజు

## ఓటు హక్కు వినియోగించుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి - స్వప్న దంపతులు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ). 14/12/2025 నల్లబెల్లి మండలం,నర్సంపేట నియోజకవర్గం,వరంగల్ జిల్లా రెండో విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది దంపతులు.

## స్కూల్ ఎక్సెలెన్స్ పురస్కారం అందుకున్న షైన్ హై స్కూల్.




ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో 2025 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా, ప్రిన్సిపాల్ శ్వేత స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్నారు.విద్యార్థుల విద్య పట్ల అంకిత భావం తో పనిచేస్తున్నందుకు గాను,పాఠశాల లో విద్యార్థులకు పలు విద్య వనరులతో విద్య అందిస్తున్నందుకు గాను,పిల్లలకు సృజనత్మక విద్య అందిస్తున్నందుకు గాను ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకున్నందుకు చాలా సంతోషం గా ఉందని, ఈ అవార్డ్ అందచేసిన బ్రెయిన్ ఫీడ్ సంస్థకు ధన్యవాదములు తెలిపారు.ఈ పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ లాల్ మహమ్మద్ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పలు పాఠశాలల కరెస్పాండంట్ లు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి.



కడెంగారి ఆంజనేయులుకు మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిశంబర్ 14:మెదక్ జిల్లా. శివంపేట మండలం రత్నపూర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కండెగారి ఆంజనేయులు ముదిరాజ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి , శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ , ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారి గంగాధర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు.గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగేలా నేను ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పేదల ఇళ్లలో వెలుగులు నింపిందని అన్నారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 4వ వార్డు అభ్యర్థిగా సంగిశెట్టిసంతోషవిజయం

వలిగొండ డిసెంబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా 4 వార్డ్ అభ్యర్థిగా సంగిశెట్టి సంతోష విజయం సాధించారు



## ప్రశాంతంగా ముగిసిన రెండవ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ.

పోలింగ్ కేంద్రాల వద్ద కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ.నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:14 ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు.. ఓట్ల లెక్కింపు పక్రియలో గొడవలు, అల్లర్లు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు జిల్లా ఎస్పీ. గ్రామాల్లో గొడవలు,అల్లర్లు సృష్టించే వారిపై ప్రత్యేక బృందాల ద్వారా నిఘా ఏర్పాటు..జిల్లాలో పోలీస్ యాక్ట్ 30 అమలు..గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకి అనుమతి లేదు జిల్లా ఎస్పి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మీడియా ప్రతినిధికి సి ఐ బెదిరింపులు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:14 నల్గొండ జిల్లా ఎన్నికల కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధిని పోలీసులు అడ్డుకున్నారు.నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర పోలింగ్ కేంద్రం వద్ద కవరేజ్ చేస్తున్న క్రమంలో మీడియా ప్రతినిధి వరకాంతం కిరణ్ కుమార్ రెడ్డిపై అక్కడ విధుల్లో ఉన్న సీఐ బీసన్న బెదిరింపునకు పాల్పడ్డారు. 'ఇక్కడ నీకేం పని' అంటూ బెదిరించి పోలీస్ జీపులో ఎక్కించి తీసుకెళ్లారు.





# ఘనంగా చెరుకూరి అక్షిత పుట్టిన రోజు వేడుక

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన చెరుకూరి వెంకటేశ్వర్లు - రాధమ్మ దంపతుల కుమారుడు రాము-సుజాతల మొదటి కుమారుడు అక్షిత్ ఐదవ పుట్టిన రోజు వేడుకలు ఈరోజు వారి గృహము నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షిత్ జేజి చెరుకూరి వద్దండమ్మా బాబాయిలు పిన్నమ్మలు మామయ్యలు అత్తయ్యలు గ్రామ సంఘస్తులు వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# మల్లవరం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర విస్తృత ప్రచారం

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మల్లారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధి, ప్రశాంతత కోసం బిఆర్ఎస్, టిడిపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కటికి నరసింహారావును గెలిపించాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు కోరారు. మల్లారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, టిడిపి పార్టీలు సర్పంచ్, వార్డుల అభ్యర్థులను గెలిపించి మల్లారం గ్రామ పంచాయతీ ప్రతిష్ఠను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా తాను తల్లాడ నుంచి మల్లారం మీదుగా గంగదేవిపాడు వరకు తారురోడ్డు నిర్మాణం, మల్లారం ను బాలపేట రోడ్డు మరమ్మతులు, రైతువేదిక, అంబేద్కర్-పూలే ఎస్సీ కమ్యూనిటీ హాలు, గ్రామ పంచాయితీలో తొబ్బై శాతం అంతర్గత సిసి రోడ్లు నిర్మించడం, తాగునీరు, సాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించిన విషయం ఎంపిటిసి సభ్యురాలు కటికి భారతమ్మ గారితోపాటు మల్లారం ప్రజలందరికీ తెలుసునని చెప్పారు.

# అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఆశీర్వదించి గెలిపించండి

గ్రామ కాంగ్రెస్ పార్టీ ని ముందుండి నడిపిస్తున్న వరకాంతం జంగారెడ్డి ప్రజా గొంతుక న్యూస్‌బీ(చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ అభివృద్ధిని ఆకాంక్షించే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ బ్యాట్ గుర్తుకు మరియు వార్డ్ మెంబర్ల కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి. రాజకీయం అంటే పదవి కాదు బాధ్యతని దానిని సమర్థవంతంగా నిర్వహించినపుడే ప్రజల నుండి ప్రశంసలు వస్తాయని అన్నారు.గ్రామ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మా వంతు కృషి చేయడం జరిగిందని అన్నారు.గతంలో మాకు పదవి ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధిలో ఏమాత్రం వెనుకడుగు వేయలేదు.గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం రెండు సంవత్సరాల నుండి సర్పంచ్ లేకున్నప్పటీకి మా శక్తి మేర అభివృద్ధి పనులు చేసాము.మరికొన్ని పనులు చేస్తున్నామని జంగారెడ్డి తెలిపారు. ఎండాకాలంలో నీటి ఎద్దడిని తీర్చడానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నోషి లాబ్ సహకారంతో పలు బోర్లు వేయించి గ్రామంలోని ప్రతి ఇంటికి నీటి సమస్య తీర్చామని. మార్కండేయ కాలనీలో అసంపూర్తిగా మిగిలిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పూర్తిగా నిర్మించి కాలనీలొ గత 15 సంవత్సరాల నుండి ఉన్న సమస్యలను తీర్చడం చేసామని, గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నోషి లాబ్ సహకారంతో పనులు జరుగుతున్నాయి పాఠశాలను మన జిల్లాలో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి రూపొందించబడుతుంది. పదవ వార్డు లో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యను తీర్చడమైనది.పలు సంఘాలకు భవన నిర్మాణాలకు కావలసిన నిధులను సమకూర్చడమైనది. గ్రామంలోని విద్యుత్ సమస్యలు, ఒక ట్రాన్స్ఫార్మర్ నిర్మించడం జరిగింది. గ్రామంలోని నిరుపేదలకు మరియు ఇల్లు లేని వారికి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా పలువురికి ఇల్లును ఇప్పించడంలో మా వంతు కృషి చేయడం అయినది. గ్రామంలోని శతాబ్ద కాలంగా రేషన్ కార్డులు నోచుకోని కుటుంబాలకు రేషన్ కార్డులు ఇప్పించడంలో మా వంతు సహకారం చేయడమైనది గ్రామంలోని అస్తవ్యస్తంగా ఉన్న ప్రధాన రహదారిని పలుమార్లు మట్టి పోసి చదును చేయడం అయినది. ఇప్పటివరకు గ్రామ అభివృద్ధి కోసం నా శాయశక్తుల కృషి చేశాను ఇప్పుడు మీ ఓటు బలంతో ప్రభుత్వ సహకారంతో ఇంకా కొన్ని పనులు చేయాలనుకుంటున్నాము. గ్రామంలో అర్హులైన ప్రతి యువతకు ఉపాధి అవకాశం కల్పించడం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు పింఛన్లు ఇప్పించడం యువకులకు ఇండోర్ గేమ్స్ మరియు అవుట్డోర్ గేమ్స్ కోసం క్రీడాస్థలం ఏర్పాటు,,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు, నిర్మాణానికి సెలవు కేటాయించబడినది వృద్ధులకు వసతి కేంద్రం ఏర్పాటు ,ఓపెన్ జిమ్ వ్యాయామశాల ఏర్పాటు, నిరుపేదలకు మరియు ఇల్లు లేని వారికి ఖాళీ స్థలం కేటాయించి వారికి ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు, గ్రీనరీ పార్క్ ఏర్పాటు, మహిళా మణులకు మహిళా భవనం ఏర్పాటు , డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరణ ,విద్యుత్ సమస్యను ప్రస్తుతం తీర్చడం జరిగినది.గ్రామం లో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తీరుస్తామని,గ్రామాన్ని జిల్లాలోని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాము.ఈ ఒక్కసారి గెలిచే అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాము.గ్రామంలో ప్రతి అర్హులైన ప్రతి పౌరులకు ప్రభుత్వం ద్వారా సమకూరు సంక్షేమ పథకాలు ఇప్పించడానికి ముందుంటామనితెలియజేశారు.మునుగోడుశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రాబోవు కాలంలో మన గ్రామ అభివృద్ధి ఎంతో జరగాల్సి ఉన్నదని తెలియజేశారు. పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. ఏమ్మెల్యే గా రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. కాబట్టి సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ఓటర్లను కోరారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ల ను కూడా గెలిపించాలని కోరారు.





# ఇంటింటి ప్రచారంలో హుషారుగా పాల్గొంటున్న గౌరీ శ్రీనివాస్

ప్రజా గౌంతిక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీలకు,కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధి ద్యేయంగా,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్. గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ,ఓటర్ మహాశ్రయులను తమ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడంజరిగింది.ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరటం జరిగింది.అధికార పార్టీకి పట్టం కట్టండి అని దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజలను అన్నా తమ్ముళ్లను,అక్కా చెల్లెళ్లను,గ్రామ పెద్దలను కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ కోరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు మెంబర్ రావుల శ్రీశైలం దంపతులు మాజీ అధ్యక్షులు రాసాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# మర్రి నర్సింహా రావు దశదిన కార్యక్రమం లో పాల్గొన్న వేం చిలువేరు సమ్మి గౌడ్

ప్రజాగొంతుక /కేసముద్రం /డిసెంబర్ /14కేసముద్రం మండలం లివెంకటగిరి గ్రామానికి చెందిన కేసముద్రం మండల మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు సోదరులు (చిన్న తమ్ముడు) సీనియర్ సివిల్ కాంట్రాక్టర్ మర్రి నర్సింహా రావు అనారోగ్యం తో పరమపదించగా ఈ రోజు కర్మల లో భాగంగా తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి నర్సింహా రావు కటుంబానికి కి మనోధైర్యాన్ని కల్పించారు వేం రాం చంద్రారెడ్డి, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బండి సంపత్ కుమార్, భూమటి పురుషోత్తం, మల్లన్న పాల్గొన్నారు..

# తల్లాడ ,నారాయణపురం గ్రామ ప్రజల ఆశీర్వాదమే నాకు శ్రీరామ రక్షపెరిక.నాగేశ్వరరావు(చిన్నబ్బాయి)

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మీ అందరి మధ్యలో మీ కుటుంబ సభ్యుడిగా ఉన్న నన్ను ఆశీర్వదించి గెలిపించండిలిపదిహేడు నా జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు పై ఓటు వేసి అత్యదిక మెజారిటీ తో నన్ను గెలిపించి ఆశీర్వదిస్తారు అని కోరుకుంటున్న మీ బీసీ బిడ్డ నిలితల్లాడ పంచాయితీ లో పోటీ చేస్తున్న పద్నాలుగు వార్డుల అభ్యర్థులను కూడా అత్యధిక మెజార్టీ తో గెలిపించండిలినిత్యం గ్రామ పంచాయితీ కి వస్తా, ప్రతి వార్డు లో తిరుగుతూ గ్రామ పంచాయితీ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానులిగ్రామ పంచాయితీ కి వచ్చే కేంద్ర రాష్ట ప్రభుత్వాల నిధులతో గ్రామ అభివృద్ధి చేసే బాధ్యత నాదిలితల్లాడ గ్రామపంచాయితీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన బి ఆర్ యస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) మాట్లాడుతూ ఈ నెల పదిహేడు వ తారీకు నా జరగబోయే తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్న నా ఎన్నికల గుర్తు బ్యాట్ గుర్తు పై ఓటు వేసి అదే విధంగా నాతో పాటు పద్నాలుగు వార్డుల అభ్యర్థులను కూడ అత్యధిక మెజారిటీ తో గెలిపించండి అని తల్లాడ , నారాయణపురం గ్రామ ప్రజల అందరూ ఒక్కసారి నాకు అవకాశం కల్పించి మీ బిడ్డ గా నన్ను గెలిపించలని కోరుతున్నాను. ప్రతి రోజూ గ్రామ పంచాయితీ కి వస్తూ, ప్రతి వార్డులో తిరుగుతూ నిత్యం మీ మధ్యనే ఉంటూ గ్రామానికి సంబదించిన ఏ సమస్యలు ఉన్న వాటి పరిష్కారం కోసం పనిచేస్తాను ,గ్రామాల్లో సైడ్ డ్రైనేజీల సమస్యలు ఉన్న, విధి లైట్స్, పారిశుధ్య పనులు కానీ, గ్రామ పంచాయితీ లో ఏ సమస్య ఉన్న కేంద్ర రాష్ట ప్రభుత్వాల నిధులతో గ్రామ పంచాయితీ కి వచ్చె నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను, మీ అందరికీ అందుబాటు లో ఉంటూ పిలిస్తే పలుకుతాను, మీ అందరి కుటుంబ సభ్యుడిగా మీలో ఒకడిగా మాట ఇస్తున్న ఒక్కసారి అవకాశం కల్పించండి నేను మీ అందరి అభిప్రాయం మేరకు పనిచేస్తానని మాట ఇస్తున్న తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి మీ అందరి వాడిని మీ చిన్నబ్బాయిని.

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

# అందరికి అందుబాటులో ఉంటా



ప్రజా గౌంతిక న్యూస్:(చౌటుప్పల్)చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని దేవలమ్మ నాగవరం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గడప గడప తిరిగి ఓటు వెయ్యాలి అని కోరడం జరిగింది.వారితో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తానని.రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశయంతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తారని,మంచి ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధికి డి నాగవరం పంచాయతీ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు కుంటానని, పేద ప్రజల పిల్లల విద్య కొరకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చనని మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు.ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం15 డిసెంబర్2025

## అక్కల్ చెడ , కట్టయ్యపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి .కత్తెరగుర్తును , గ్యాస్ పొయ్యి గుర్తును గెలిపించండి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 14 డిసెంబర్ 2025. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లో, అక్కల్ చెడ , కట్టయ్యల్లె ప్రజలకు మనవి ఏమనగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య బుజ్జి సురేష్ ల కత్తెర గుర్తుకు మరియు 9 వ వార్డు కు చెందిన బొంత సురేష్ ను , 10వ వార్డు కు చెందిన కక్కెర్ల రజిత శ్రీను లను ( గ్యాస్ పొయ్యి గుర్తు ) అమూల్యమైన ఓటు ద్వారా గెలిపించాలని , గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ , 9, 10 వార్డ్ మెంబర్లు మనవి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపిస్తే , గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ఊరి సమస్యలపై కొట్లాడి పోరాడి , ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని వాగ్దానం చేశారు. గెలిచిన అనంతరం , కట్టయ్య పల్లెలో ఇందిరమ్మ ఇండ్లు , కట్టయ్య పల్లెకు 10 , 15 మంజూరు చేయిస్తామని , పెండింగ్ లో ఉన్న పెన్షన్లు అర్హులకు అందేలా కృషి చేస్తామని,వీధిలైట్లు , మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన గ్రామ ప్రాంతంలోని అర్హులకు అందేలా కృషి చేస్తామని, కట్టయ్య పల్లెలోని మూడు వార్డులకు గాను సంబంధిత మంచినీటి మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, అభి వృద్ధి పనులను గెలిపించిన వెంటనే 6 నెలల్లో పూర్తయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ డేవిడ్ గారికి శుభాకాంక్షలు.

– జోగులాంబ గద్వాల జిల్లా భీమ్ ఆర్మీ నాయకులు మోజేష్

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగెర గ్రామం నూత నంగా నీకైనా సర్పంచ్ డేవిడ్ గారికి మర్యాద పూర్వకంగా కలిసి ఘనం గా శుభాకాం క్షలుతెలియజేశారు.దావీదు,విజయ్,దయాకర్,రవి,సుమన్,అనిల్,తదితరు లు ఉన్నారు.



## గోపరాజు పల్లి లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

సలిగంజిపృద్వి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటన వలిగొండ డిసెంబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి సలిగంజి పృద్వి విజయం సాధించినట్లుఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డిప్రకటించారు విజయం సాధించడం పట్ల సలిగంజి పృద్వి మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామానికి ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు



## స్వతంత్ర అభ్యర్థి షేక్ మేహారాజుకు తల్లాడ జర్నలిస్టులు మద్దతు..

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్. మెహరాజ్ (రోబో)కు తల్లాడ జర్నలిస్టులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన వారితో కలిసి తన ఎన్నికల గుర్తు ఫుట్బాల్ కు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. తల్లాడ జర్నలిస్టులు స్వతంత్ర అభ్యర్థి మేహారాజుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికల్లో తన గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తనకు ఓటేసేందుకు అనుకూలంగా ఉన్నారని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తల్లాడ జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గోడ్ల నరసింహారావు, పగిడిపల్లి లాజరు, గొల్లమందల ప్రేమ్ కుమార్, కొత్తపల్లి విజయ్ తదితరులు ఉన్నారు.

## వెంకటాపురం ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన భద్రాచలం పొదెం విరయ్య



వెంకటాపురం డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు (%జుశ మీూూ%) పొదెం వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై మస్తాన్ బిర్యానీ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినంద నీయమని, ఇలాంటి వ్యాపార సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడతాయని పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలతో వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని రెస్టారెంట్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారంలో హుషారుగా పాల్గొంటున్న కాశ అంజలి గంగాధర్

జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాశ అంజలి గంగాధర్ ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీలకు,కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంజలి గంగాధర్ గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ,ఓటర్ మహాశ్రయులను తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడంజరిగింది.ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరటం జరిగింది.అధికార పార్టీకి పట్టం కట్టండి అని తిరుమలాపురం గ్రామ ప్రజలను అన్నా తమ్ముళ్లను,అక్కా చెల్లెళ్లను,గ్రామ పెద్దలను కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి అంజలి గంగాధర్ కోరడం జరిగింది.

## ఠాణా నుంచే పోలింగ్, కౌంటింగ్ సమీక్షించిన డీసీపీ రామ్ రెడ్డి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ నుంచే పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసి ప్రతి క్షణాన్ని లైవ్‌గా గమనించారు.డీసీపీ రామ్ రెడ్డి ఠాణా నుంచే అన్ని పోలింగ్ కేంద్రాల పరిస్థితిని సమీక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులకు స్పష్టమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ముందస్తుగా అదనపు భద్రతా బలగాలను మోహరించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.ఎన్నికల అనంతరం గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించవద్దని డీసీపీ స్పష్టంగా హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను సహించబోమని తెలిపారు. పోలీసు శాఖ అప్రమత్తత, ఆధునిక సాంకేతికత వినియోగంతో ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని డీసీపీ బి. రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి



కోమటిరెడ్డి రాజ్ గొపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) మునుగోడు నియోజకవర్గం లో మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలం లోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ఈ వారం రోజులు డబ్బు,మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండని కోరారు.10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్న చోట వారి డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటువేయాలన్నారు.చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మం వైపు ఉన్నాడని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటుంది కావున కాంగ్రెస్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ కి ఓటు వేయాల్సిందిగా కోరారు.నిజాయితీగా ప్రజా సేవ చేయాలని లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని అక్రమ సొమ్ము, అధర్మం వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వుండడని,అతని అనుచరులు కూడా అక్రమం వైపు నిలబడరని అన్నారు.ప్రచారం కార్యక్రమంలో పాల్గొనడానికి గ్రామానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి ఆహ్వానించిన దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజలు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వస్తున్నాడని తెలిసి కార్యకర్తలు ఉదయం నిండే కార్యకర్తల సందడి మొదలైంది.గ్రామ మహిళలు ప్రజలు రాజగోపాల్ రెడ్డి ని కలవడానికి ఆయనతో ఫొటో తీసుకొనుటకు పోటీ పడ్డారు.ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రావడం వల్ల కార్యకర్తల్లో ఉత్సహంరెట్టింపయ్యింది.రాజగోపాల్ రెడ్డి గ్రామ ప్రజలకు హామీలిచ్చారు.గ్రామానికి డబల్ రోడ్డు, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల జాగలు లేనివారికి ఇండ్ల జాగలు ఇపిస్తానని తెలిపారు.నీరిద్యోగ యువరకు ఉపాధిదిశగా ఉపాధి అవకాశాలు కలిపిస్తానని అన్నారు.గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చూడాలని పెన్షన్ లేనివారికి పెన్ష వచ్చే విదంగా చేస్తానని గ్రామ ప్రజలకు తెలిపారు.ప్రభుత్వం మనదే ఎమ్మెల్యే నేనే ఇంకా ఏమికావాలె సర్పంచ్ ని గెలిపించుకోవాలని గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య అధ్యక్షత వహించగా ప్రచారం రథం పైకి రాజగోపాల్ రెడ్డిని ఆహ్వానించారు.వారితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యను, కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి పన్నాల రాజు రెడ్డి ఇంచార్జ్ లు బాబా షరీఫ్, కానుగు శేఖర్ ముదిరాజ్ ను మరియు సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ ను ప్రచారం రథంపైకి అహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ మాజీ జెడ్పిటీసీ ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ,మొగుదాల రమేష్ చింతల సాయిలు తదితరులు పాల్గొన్నరు.

# ఓటు కోసం మద్యం గ్రామాల భవిష్యత్తు ఎవరి చేతుల్లో?



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గ్రామ పల్లెల్లో ఎన్నికలు అంటే ఒకప్పుడు పండుగ. కానీ నేడు అదే ఎన్నికలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే రణరంగంగా మారాయి. ప్రతి వాడలో క్యాంపులు, మటన్%–%చికెన్ విందులు, బ్రాండెడ్ మద్యం ఏరులై పారుతోంది. ఓటును ఆకర్షించేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు హద్దులే లేకుండా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.ఒక రోజు మద్యం, ఒక విందు కోసం పచ్చటి సంసారాలు నాశనం కావాల్సిందేనా? మద్యానికి బానిసై తల్లి కన్నీరు, భార్య వేదన, పిల్లల ఆకలి పెరిగితే దానికి బాధ్యత ఎవరిది? ఎన్నికల పేరుతో ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడడం ఎంత వరకు సమంజసం?ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉంది? మద్యం, డబ్బు, బెదిరింపులతో ఓటును కొనుగోలు చేసే ఈ దురాచారాన్ని ఎవరు ఆపాలి? ఇంత ఖర్చు పెట్టి గెలిచిన అభ్యర్థి రేపు అప్పుల ఊబిలో కూరుకుపోయి తన ఖర్చు వసూలు చేసుకునే ప్రయత్నంలో ప్రజలపై భారంగా మారడంలేదా?ఈరోజు మద్యం పెట్టినవాడు మీ బంధువా? మీ పిల్లల చదువులు చూసేవాడా? మీ ఊరి అభివృద్ధికి నిజంగా శ్రమించే వ్యక్తినా? క్షణిక ఆనందం కోసం భవిష్యత్తును తాకట్టు పెట్టడం జ్ఞానమా?కొంతమంది ప్రజలు ప్రలోభాలకు దూరంగా ఉండాలని ప్రయత్నించినా, ఒత్తిడులు, భయాలు, వేరే మార్గాల ద్వారా లొంగదీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యమా? లేక ప్రజల బలహీనతలపై దాడియా?ప్రజలారా%ొ% ఒకసారి కాదు, వందసార్లు ఆలోచించండి.మద్యం కాదు %–% మంచి నాయకుడు కావాలి. విందులు కాదు %–% విలువలు కావాలి. నయానో భయానో ఓటు ఇవ్వకుండా, మనసుతో ఓటు వేయండి.ఓటు పవిత్రం.మీ ఓటే మీ కుటుంబానికి రేపటి వెలుగు.ప్రలోభాలకు కాదు %–% అభివృద్ధికి ఓటు వేయండి.

## కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

# అందరికి అందుబాటులో ఉంటా



జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎరవేణి లక్ష్మి రమేష్ అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గడప గడప తిరిగి ఓటు వెయ్యాలి అని కోరడం జరిగింది.వారితో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తానని.రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశయంతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తారని,మంచి ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధికి తిరుమలాపురం పంచాయతీ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు కుంటానని, పేద ప్రజల పిల్లల విద్య కొరకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చనని మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు



# యువత మేలుకో అభివృద్ధికి ఓటు వేసి గెలిపించండి జెల్ల అఖిల అనిల్ కుమార్

జగిత్యాల జిల్లా డిసెంబర్ 13 ప్రజా గుంతక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధాముని పల్లె గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జెల్ల అఖిల అనిల్ కుమార్ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అధికార పార్టీకి కట్టం కట్టండి గ్రామ అభివృద్ధికి నాంది పలకండి. గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ అభ్యర్థి అఖిల అనిల్ కుమార్ మాట్లాడుతూ మీ ఓటుతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి. అనునిత్యం గ్రామంలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని, పార్టీలకు అతీతంగా, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను ప్రార్థించారు.



# మన గ్రామనికి రాష్ట్రపతి అవార్డు వచ్చే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తాను

జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగాధమునిపల్లి గ్రామంలో అల్లూరి రాజవ్వ-సత్యనారాయణ రెడ్డి గారు ఇంటింటా ప్రచారం చేస్తూ విధులలో తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు.. నేను ఈ గ్రామాన్ని గత 30ముప్పై సంవత్సరాలుగా అభివృద్ధి చేస్తున్నాను.. ఈ రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో మంత్రి లక్ష్మణ్ కుమార్ అండదండ ల తో గ్రామన్ని అన్ని రంగాలలో పురోగతి చేస్తానని నేను గతం లో సబ్ స్టేషన్ గ్రామంలో మంజురు చేయించాను. మార్కండేయ దేవాలయానికి, అభివృద్ధి కి కృషి చేసానాని అలాగే సిసి రోడ్లు డ్రైనేజీ లు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు, పింఛన్ లు ఇప్పించానని గ్రామం లో పాఠశాల అభివృద్ధి కి కృషి చేసానాని ఇప్పుడు గెలిస్తే గ్రామం లో భారతమత గుడి కట్టిస్తానని, బ్యాంక్ ఏర్పాటు చేస్తానని తెలిపారు గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

# ప్రజల సేవలో పోలీస్ శాఖ ఖిలా వనపర్తిలో ఏసీపీ కృష్ణ ఆదర్శ చర్య

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ధర్మారం మండలం ఖిలా వనపర్తి పోలింగ్ కేంద్రంలో మానవత్వం వెల్లివిరిసింది. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధురాలితో పెద్దపల్లి ఏసీపీ కృష్ణ ఆప్యాయంగా మాట్లాడి ఆదర్శంగా నిలిచారు. "ఓటు వేసారా?", "పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు పోలీసుల సహాయం అందిందా?", "ఆరోగ్య పరిస్థితి బాగుందా?" అంటూ వృద్ధురాలిని సానుభూతితో అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయం అందించాలని అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమని, ప్రతి పౌరుడు ఎలాంటి భయాలు లేకుండా, ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఓటు వేయాలని ఏసీపీ కృష్ణ అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు పోలింగ్ కేంద్రాలకు వచ్చినప్పుడు వారికి పూర్తి సహకారం అందించాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. పోలీసులు ప్రజల రక్షణకే కాకుండా, ప్రజల సేవకులని మరోసారి నిరూపించారు.పోలింగ్ కేంద్రంలో ఏసీపీ కృష్ణ చూపిన మానవీయతను చూసిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసులు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ భరోసా కల్పిస్తున్న ఏసీపీ కృష్ణ చర్యలు పోలీసు శాఖకు గౌరవాన్ని తీసుకొచ్చాయని పలువురు అభిప్రాయపడ్డారు.



# పోలింగ్ కేంద్రాల్లో డీసీపీ తనిఖీలు... కట్టుదిట్టమైన భద్రత

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది అని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందన్నారు.అంతర్గం మండలంలోని కుందనపల్లి, పెద్దంపేట్, ఎల్లంపల్లి, మూర్మూర్, గోలీవాడ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను డీసీపీ స్వయంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది విధులు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.పోలింగ్, కౌంటింగ్ పూర్తై ఫలితాలు వెలువడే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని డీసీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు పాల్గొన్నారు.



# వేములకొండ సర్పంచిగా ఏర్పుల వెంకటేశం విజయం

వలిగొండ డిసెంబర్ 14. ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల వెంకటేష్ ఘన విజయం సాధించారు ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామ ప్రజల సహకారంతో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని అన్నారు



# గురునాథ్ పల్లి సర్పంచిగా ఆవుల నరసింహ విజయం

వలిగొండ డిసెంబర్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని గురునాథ్ పల్లి టిఆర్ఎస్ పార్టీసర్పంచిగా ఆవుల నరసింహ విజయం సాధించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని అన్నారు



# బ్యాట్ గుర్తుకు ఓటు వేసి జెగిశెట్టిపద్మ స్వామిని సర్పంచిగా గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లె గ్రామం ఓటరు మహాశయులకు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జెగిశెట్టి పద్మ స్వామి విజ్ఞప్తి చేస్తూ మన గ్రామంలోని పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులు యువజన సంఘాలు యువకులు మహిళా సోదరులందరికీ ఒక్కసారి ఆలోచన చేయమంటున్నారు.17వ తారీఖున జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు మన గ్రామ భవిష్యత్తుని అభివృద్ధిని నిర్ణయిస్తాయి కావున గ్రామ ప్రజలు ఒకసారి చర్చించుకోండి సర్పంచ్ అయిన మన వార్డు మెంబర్ లైనా ఎవరైతే మనకు అందుబాటులో ఉండి మనకు సేవ చేస్తారో గ్రామాన్ని అభివృద్ధి చేస్తారో వాళ్లకి మీయొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని నాయొక్క ప్రార్థన.నేను పద్మ స్వామి మీకు మన గ్రామంలో చేయబోయే హామీలను నెరవేరుస్తారని దయచేసి ఒక్కసారి చదివి నిర్ణయం తీసుకోండిఒకసారి దయచేసి ఆలోచన చేయండి సర్పంచ్ గా బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారీటితో గెలిపించగలరని గ్రామ ప్రజలను కోరారు.

6

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం15 డిసెంబర్2025

# యువత దైవత్వంతో పాటు విద్యపై శ్రద్ధ వహించాలి






ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో అదివారం అన్న ప్రసాద వితరణ చోల్లేటి శైలందర్ స్వామి-హేమారాణి దంపతులు జస్వంత్,అద్విత అద్విన్ మరియుఘంట సత్యనారాయణ-/అనంతలక్ష్మి ఘంట పవన్ కుమార్ మమత దంపతులు కుమారుడు దీక్షిత్ రామ్ సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేసినారు అన్నదాన ప్రభులు మాట్లాడుచు భారత దేశంలో ఉన్న యువత దైవత్వంతో పాటు చదువుకోవాలి సమాజానికి సేవ చేయాలి దేశ ఉన్న యువత తలుసుకుంటేనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు/గురు స్వాములు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, దేవరపేల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్,సుక్కసుదర్శన్,కుంటలశశికాంత్,పాశం కృష్ణ,బొబ్బిళ్ల సామ్రాట్,పల్సం రాజేష్ గౌడ్,పెంబర్ల గణేష్,జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్,ఉప్పుదుర్గాసాయి,ఇమ్మడి ఈశ్వర్,కేతారాజు మహేష్,మిర్యాల విజయ్, తెజేశ్వర్,మంద విజయ్ రెడ్డి,కళ్లెం కృష్ణ, జోగేరందర్,నారెందర్ నాయక్,కళ్లెం తీరమలేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రజాస్వామ్యానికి బలమైన ముద్ర పెద్దపల్లిలో 84.15% పోలింగ్



ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గ్రామీణ ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు. ఆదివారం నిర్వహించిన పోలింగ్‌లో నాలుగు మండలాల పరిధిలో మధ్యాహ్నం 1 గంట వరకు 84.15 శాతం ఓటింగ్ నమోదు కావడం ప్రజల్లో ఎన్నికల పట్ల ఉన్న చైతన్యానికి నిదర్శనమని తెలిపారు. మొత్తం 94,807 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు.పోలింగ్ సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, ధర్మారం మండలంలోని జడ్పీ హైస్కూల్ దొంగతుర్తి, మేడారం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ ధర్మారం, అలాగే పాలకుర్తి మండలంలోని కుక్కల గూడూరు, ఈసాల తక్కలపల్లి, పాలకుర్తి, బసంత్ నగర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అంతర్గాం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ఆన్‌లైన్ ప్రక్రియను కూడా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిసెప్షన్ కౌంటర్ల వద్ద ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఎన్నికల రిపోర్టింగ్ సకాలంలో అందించాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రతి దశ పారదర్శకంగా జరగాలని, సిబ్బందికి భోజన ఏర్పాట్లు సక్రమంగా చేయాలని, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో నరేందర్, పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, తహసిల్దార్లు శ్రీనివాస్, సునీత, ఎంపీడీవోలు ప్రవీణ్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రజల సహకారంతో ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని జిల్లా యంత్రాంగం సంతృప్తి వ్యక్తం చేసింది.



# ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్తెన రజిత మల్లయ్య ను గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం నందిపల్లి గ్రామ అభివృద్ధి కోసంమీ వాడిని.మీలో ఒక్కడిని.మీ మధ్యే ఉంటూ ఆశీర్వదిస్తే మన గ్రామని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి గ్రామ సభ్యుడుగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి అత్తిన రజిత,మల్లయ్య అన్నారు. గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుపై ఓటువేసి గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాడభివృద్ధికి అందరి సహకారం తీసుకొని అభివృద్ధి చేస్థానని తెలిపారు. అవకాశం ఇస్తే ఆదర్శ వాడగా తీర్చిదిద్దుతామన్నారు. డ్రైనేజి సమస్యలను శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు పరిశుభ్రతపై దృష్టి పెట్టి ఆరోగ్య గ్రామ గా తీర్చిదిద్దుతాన ని తెలిపారు. కృషి చేస్తూ వారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతామ న్నారు. మన వాడలో అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా ముందుకు సాగుతా అన్నారు.గ్రామంలో,మీ అందరి సహాకారంతో ఆదర్శ వాడగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. వాడలో ప్రధాన సమస్యలను గ్రామ పెద్దల సహకారం తీసుకొని అన్ని రంగాల్లో గ్రామ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలియజేశారు.

# ఉన్న ఊరు కన్నతల్లి, మన ఊరి

## అభివృద్ధి నా లక్ష్యం ఆవుల జమున సత్యం



జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లో గ్రామ సర్పంచ్ అభ్యర్థి అయినటువంటి ఆవుల జమున,సత్యం స్థానికుడిగా మంచి పట్టు ఉన్న వ్యక్తి అలాగే ఊరి యొక్క సమస్యలన్నీ కూడా తెలిసిన వ్యక్తి ప్రతి ఇంటికి వెళ్లి అందరిని పేరుపేరునా పిలిచే వ్యక్తి అలాంటి వ్యక్తి గొల్లపెల్లి సర్పంచిగా గెలిస్తే గొల్లపెల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుంది అని అక్కడి ప్రజలు ఆకాంక్ష సొంత ఊరును అభివృద్ధి చేయాలి అనే లక్ష్యంతో గొల్లపెల్లి గ్రామపంచాయతీ లొ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నారు ఆవుల జమున, సత్యం మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని మేము పుట్టిన ఊరికి ఏదైనా మంచి చేయాలనీ కోరికతో మీ ముందుకు వస్తున్నానని మా యొక్క లక్ష్యం మా ఉరి అభివృద్ధి అని దయచేసి నన్ను మీ యొక్క కుటుంబ సభ్యుడిగా భావిస్తూ గొల్లపెల్లి గ్రామ ప్రజలు అందరు కూడా మాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపిస్తారని ఆశిస్తున్నా అని అన్నారు గొల్లపెల్లి గ్రామ ప్రజలు అందరూ కూడా మీ అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకు వేసి అత్యధిక మెజారిటి ఓట్లతో గెలిపించగలరని వారు కోరారు గతంలో నా భర్త సర్పంచిగా ఓడిపోయినప్పటికీ గొల్లపెల్లి గ్రామ ప్రజలు అండదండలతో ఎంపిటిసిగా గెలిపించుకొని వైస్ఎంపీపీ గామీ అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి ఎంతో సేవ చేశానని గుర్తు చేశారు.తనకు ప్రజా సేవ చేయాలని తపన ఉందని గ్రామస్తులు అలోచించి ఉంగరం గుర్తు ఓటు వేయాలని ఆవుల జమున సత్యం అన్నారు.తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి,గ్రామ అభివృద్ధే లక్ష్యంగా గొల్లపెల్లి ప్రజల మరియు యువకుల సహకారంతో అభివృద్ధి చేస్తానని నాపై నమ్మకంతో ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తారని ఆశిస్తూ మీ బీసీ అభ్యర్థి ఆవుల జమున సత్యం ధీమా వ్యక్తం చేశారు



# శివంపేట మండల కేంద్రంలో ఆవుల రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వారాల గణేష్ విజయానికై, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 14 : మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వారాల గణేష్ విజయానికై నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, విచ్చేసి గ్రామంలోని వాడవాడల తిరుగుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వారాల గణేష్ ను సర్పంచ్ గా గెలిపించండి శివంపేట మండల కేంద్రాన్ని ఆదర్శ మండల కేంద్రంగా జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచుతానని తెలిపారు. శివంపేట మండల గ్రామ ప్రజలకు అక్కాచెల్లెళ్లకు, అన్నా తమ్ముళ్లకు, పెద్దలకు యువతకు పేరుపేరునా కోరుతూ మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వారాల గణేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో హాజరై విజయవంతం చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లను, రేషన్ కార్డులను, ఉద్యోగాలను, గ్రామాల అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలోనే జరిగిందని ప్రచారంలో తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వారాల గణేష్ రోడ్షకు హాజరైన ఉద్దేశించి మాట్లాడారు. ఒక అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోండి.

# గుండె నిండా బాధలోనూ అవయవ దానం బుద్దే చంద్రమౌళి కుటుంబం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి నివాసి చిరు వ్యాపారి బుద్దే చంద్రమౌళి అనారోగ్యంతో బ్రెయిన్ డెత్ అయి అకాలంగా మృతి చెందారు. ఈ విషాద సమయంలోనూ వారి కుటుంబ సభ్యులు మానవత్వానికి మారు పేరుగా నిలిచారు. జీవన్ దాన్ డాక్టర్లు అవయవ దానంపై అవగాహన కల్పించడంతో చంద్రమౌళి కుటుంబ సభ్యులు కాలేయం, కార్నియాలను దానం చేయడానికి సమ్మతించారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు లభించగా, కాలేయం దానంతో మరో ఇద్దరికి ప్రాణభిక్ష లభించి మొత్తం నలుగురికి పునర్జన్మ లభించింది. ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న భార్య పద్మావతి, కుమారులు, కోడళ్లు, మనవలు సమాజానికి ఆదర్శంగా నిలిచారు. వారి త్యాగస్ఫూర్తిని కొనియాడుతూ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి తదితరులు కుటుంబ సభ్యులను ఘనంగా అభినందించారు. అవయవ దానం ద్వారా మరణానంతరం కూడా జీవించడం సాధ్యమని ఈ సంఘటన నిరూపించిందని వారు పేర్కొన్నారు.

# బుగ్గారం మండలకేంద్రంలో మాజీ మంత్రి ప్రచారం





జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తూడిచర్ల శంకర్ మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారు స్థానిక బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో సహకారంతోనే బుగ్గారం గ్రామం అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారుమోసం చేసి గెలిచిన కాంగ్రెస్ 24 నెలల్లో 24 పైసాల పని కూడా చేయలేదు...ఓట్ల కోసం చీరాల పంపిణీ చేశారనిమళ్లీ గ్రామం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తూడిచర్ల శంకర్ గారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి.



# జోలెపట్టి ఓటుఅడుగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 14: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరుడి ఆంజనేయులు వారి భార్యతో కలిసి ఇంటింటి ప్రచారంలో వినూతనంగా ఓటును జోలెపట్టుకొని ఇంటింటికి తిరుగుతూ వేడుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని గ్రామంలోని ఓటర్ మహాశయులకు తెలియజేస్తూ ఒక అవకాశం కల్పించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లన్న స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల

జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని దొంగ మల్లన్న స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.ఆదివారం ఆయన స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా మల్లన్న కల్యాణం.



పట్టువస్త్రాలు సమర్పించిన కొండా సురేఖ ప్రజా గొంతుక, కొమురవెల్లి :సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణ%శీ%ఆదివారం రోజున తోట బావి ప్రాంగణంలో బాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి జరుపుకున్నారు. మల్లన్న శరణు శరణు అంటూ జయ జయధ్వానాలు ఆలయ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. కన్నుల పండువగా జరిగిన మల్లన్న, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలతో కళ్యాణ మహోత్సవం జరిగినది. కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. శివసత్తులు శివాలెత్తగా, పోతురాజుల విన్యాసాలు, డమరుక నాదాలతో భక్తులను ఆకట్టుకున్నాయి. వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం అర్చకుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మల్లన్న కల్యాణోత్సవానికి హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు వెండి పళ్లెంలో నెత్తిన పెట్టుకుని సాంప్రదాయ బద్దంగా మేళ, తాళాలతో వచ్చి సమర్పించారు. పీఠాధిపతి శ్రీ మహామండలేశ్వర్ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానంద గిరి స్వామీజీ పర్యవేక్షణలో వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం స్వామి వారి కల్యాణం జరిగింది. ఆదివారం రోజున ఉదయము ఆలయంలోని అర్ద మండపంలో దిష్టి కుంభం బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించారు. నాలుగు నెలల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు మల్లన్న కల్యాణంతో ప్రారంభమయ్యాయి. మార్గశిర మాసం చివరి ఆదివారం స్వామి వారి కల్యాణం జరగడం ఆనవాయితీగా వస్తున్న ఆనవాయితీ. వీరశైవ ఆగమ శాస్త్రం ప్రకారం కళ్యాణ మహోత్సవం జరుగగా వధువుల తరపున ప్రాతి ఏటా మహాదేవుని వంశస్థులు మహాదేవుని మాలతి వినయ్ కుమార్ కన్యాదానం చేయగా, వరుడి తరపున పడిగన్నగారి వంశస్థులు పడిగన్నగారి బాలమణి మల్లేశం కన్యాదానం స్వీకరించారు.బలిజ మేడలాంబ, గొల్ల కేతమ్మ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం చూసి భక్తులు తరించారు. ఫాల్గుణ మాసం చివరి ఆదివారంతో జాతర బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.సిద్దిపేట పోలీస్ వారి పటిష్ట బందోబస్తు నడుమ కళ్యాణం...సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎం విజయ్ కుమార్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం, చేర్యాల సీఐ ఎల్ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ లతో పాటు సీఐ లు, ఎస్ఐ లు సుమారు 350 మంది పోలీసుల బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ రావు,ఆలయ కమిటీ చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఆలయ సిబ్బంది, ఆలయ ధర్మకర్త లు సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య, ప్రవీణ్ యాదవ్, స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు.



## లక్ష్మి పురం లో కాంగ్రెస్ అభ్యర్థి విజయ

కన్నం అలిమ చిరంజీవి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటన ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి (గ్యాదే నవీన్):గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి కన్నం అలీమా చిరంజీవి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.విజయం సాధించడం పట్ల కణం అలీమా చిరంజీవి మాట్లాడుతూ..నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామానికి ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ రెండవ వార్డ్ నెంబర్ పాక రాము గుర్తు గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డ్ సమస్యలను పరిష్కరిస్తానని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఓటర్లను గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## కొమురవెల్లి పుణ్యక్షేత్ర రైల్వే స్టేషన్‌ను సందర్శించిన రఘునందన్ రావు.



ప్రజా గొంతుక కొమురవెల్లి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం నందు ప్రారంభోత్సవానికి ముందు రైల్వే స్టేషన్ ను సందర్శించిన మెదక్ పార్లమెంట్ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ, గత సంవత్సరం ఫిబ్రవరిలో శంకుస్థాపన చేసి కేవలం 18 నెలల్లోనే రైల్వే స్టేషన్‌ను పూర్తి చేయడం ప్రధాని నరేంద్ర మోదీ గారి పనితీరుకు నిదర్శనమని అన్నారు. ఈ రైల్వే స్టేషన్‌ను పూర్తి చేసినందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే నెలలో కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, రైల్వే మంత్రి గారితో మాట్లాడి వీలైనంత తొందరగా రైల్వే స్టేషన్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బూర్గోజు స్వరూప జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు ఎక్కల దేవి శ్రీనివాస్ పుట్ట కనకయ్య సీనియర్ నాయకులు దండ్యాల బిక్షపతి రెడ్డి గుర్రాల రాములు ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్ సానాదీ కరుణాకర్ పబ్బోజు రాజు చారి బూర్గోజు నాగరాజు యువమోర్చా మండల అధ్యక్షులు నరేడ్ల నరేందర్ రెడ్డి కొమురవెల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బుడిగ బాలమని అయినాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు బాలచందర్ మరియు పాశం భరత్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సల్లూరి శోభన్ గౌడ్ సర్పంచిగాగెలిపించండి



జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామం ఓటరు మహాశయులకు గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సల్లూరి శోభన్ గౌడ్ విజ్ఞప్తి చేస్తూ మన గ్రామంలోని పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీల నాయకులు యువజన సంఘాలు యువకులు మహిళా సోదరులందరికీ ఒక్కసారి ఆలోచన చేయమంటున్నారు.17వ తారీఖున జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు మన గ్రామ భవిష్యత్తుని అభివృద్ధిని నిర్ణయిస్తాయి కావున గ్రామ ప్రజలు ఒకసారి చర్చించుకోండి సర్పంచ్ అయిన మన వార్డు మెంబర్ లైనా ఎవరైతే మనకు అందుబాటులో ఉండి మనకు సేవ చేస్తారో గ్రామాన్ని అభివృద్ధి చేస్తారో వాళ్లకి మీయొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని నాయొక్క ప్రార్ధన.నేను శోభన్ గౌడ్ మీకు మన గ్రామంలో చేయబోయే హామీలను నెరవేరుస్తారని దయచేసి ఒక్కసారి చదివి నిర్ణయం తీసుకోండిఒకసారి దయచేసి ఆలోచన చేయండి సర్పంచ్ గా బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారీటితో గెలిపించగలరని గ్రామ ప్రజలను కోరారు.



## ఎంజీ నగర్ గ్రామాభివృద్ధికి కృషి

సర్పంచ్ రత్నావత్ ప్రవళిక నాగరాజు ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 14)సూర్యాపేట: ఎంజీ నగర్ తండా అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన నూతన సర్పంచ్ రత్నావతి ప్రమీల నాగరాజు ఆదివారం అన్నారు. ఎంజీ నగర్ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సమీప అభ్యర్థి పై 64 ఓట్ల మెజారిటీతో ఆశీర్వదించి తమతో పాటు నాలుగు వార్డులను గెలిపించిన తండా ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొడ్రాయి, గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు , సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, నూతన కమ్యూనిటీ హాల్, వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని తెలిపారు.

## టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి
## అందరికి అందుబాటులో ఉంటా



జగిత్యాల జిల్లా డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అగ్గిమల్ల పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సంద వేణి శృతి నరేష్ అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గడప గడప తిరిగి ఓటు వెయ్యాలి అని కోరడం జరిగింది.వారితో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తానని.రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశయంతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తారని,మంచి ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధికి అగ్గిమల్ల పంచాయతీ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచు కుంటానని, పేద ప్రజల పిల్లల విద్య కొరకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చనని మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్ధ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్ధమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. టీవీ రిమోట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు



### మాలమహానాడుఆధ్వర్యంలోసర్పంచ్
## ఉపసర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/14 .....ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలో అశ్వాపురం మండలం చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ ఎన్నికలో బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి సర్పంచ్ గా "కొరసా అలివేలు గారు", ఉపసర్పంచ్ గా "వెన్న అశోక్ కుమార్ గారు" ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు చింతిర్యాల కాలనీ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి బొకే ఇచ్చి శాలువాతో సత్కరించిన... మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాలవ శాంసోను, జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్, బేతం దేవరాజు, యాస దేవకృప తదితరులు పాల్గొన్నారు



### పాయం వారి ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న
## అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/14:మండలం లో అమ్మగారి పెళ్లి పంచాయతీలోని కుమ్మరిగూడెం గ్రామం నివాసి పాయం సురేందర్ – కవిత దంపతుల కుమార్తె చి"పాయం లీల మేఘన ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు,అమ్మగారిపల్లి పంచాయతీ సర్పంచ్ ఇర్ప కవిత – రాజు దంపతులు, తురుమలగూడెం సర్పంచ్ కుంజ జాను, ఉప సర్పంచ్ దారావత హర్ష, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, అశ్వాపురం మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కోలా శశికాంత్, కుంజ జంపన్న,ధరావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు